# “పతంజలి యోగసూత్రములు.“

**సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిర:**
**సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ (భ.గీ.6-13)**

ధ్యానముచేయువాడు శరీరము,మనస్సు,శిరస్సు,కంఠము,సమము తిన్నగ)నిలిపి,కదలక,స్థిరముగ ఉండి,దిక్కులన జూడక నాసికాగ్రమమును వీక్షించవలెను.

**యంలబ్ధ్వా చాపరం లాభం మన్యతే నాధికం తత:**
**యస్మిన్ స్థితో న దు:ఖేన గురుణాపి విచాల్యతే (భ.గీ.6-22)**

అర్ధము--దేనినిపొందినపిదప ఇతరమగు ఏలాభమును అంతకంటే గొప్పదానినిగా తలంపకుండునో,దేని
యందు వసించి  మహత్తర దు:ఖముచే గూడా చలింపకుండునో ( అదియేఈయోగస్థితి).

# "పతంజలి యోగసూత్రములు."

## --ప్రార్ధన--

**యేగేన చిత్తస్య పదేనవాచాం**
**మలంశరీరస్యచవైద్యకేన।**
**యో - పాకరోత్తం ప్రవరం మునీనాం**
**పతంజలింప్రాజంలి రానతో - స్మి॥**
**శ్రీమత్పతంజ లేత్తస్య పదద్వంద్వ మనిందితమ్।**
**వందే యేనమన:కాయవాచం శుద్ధిర కార్యసౌ॥**

**1.)అథ యోగాను శాసనమ్।**

తాత్పర్యము : -ఇప్పుడు యోగవిద్య ఉపదేశింపబడుచున్నది.

**2).యోగశ్చి త్తవృత్తి నిరోధ: ।**

తాత్పర్యము : - యోగమనగా ఇంద్రియములలో కూడిన మనస్సు యొక్క ప్రవర్తనములను నిలుపగలుగుట.

**3)తదాద్రష్టు స్స్వరూపే - వస్థానమ్।**

తాత్పర్యము : - అట్లు నిలుప గలొగినసుడు మనలోనుండి చూచుచున్న వాడు అనగా నెవడో నానియందు నిశ్చలత గలుగును.

**4).వృత్తి స్వారూప్య మితరత్ర।**

తాత్పర్యము : - అట్లు నిలుపనిచో మనప్రవర్తనతో సమానమైన పరిస్థితులలోనే తిరుగుచుండును.

**5).వృత్తయ: పంచతయ్య: క్లిష్టా - క్లిష్టా:**

తాత్పర్యము : - ఈచిత్తము యొక్క వృత్తులు(ప్రవర్తనలు)ఐదువిధములు. అవిచిక్కులతో కూడివుండవచ్చును,కూడక వుడవచ్చును.

**6).ప్రమాణ - విపర్యయ వికల్ప నిద్రాస్మృతయః।**

తాత్పర్యము : - ఈ వృత్తులైదును. వరుసగా ప్రమాణము,విపర్యయము,వికల్పము,నిద్రా,స్మృతి,అనబడును.

**7).ప్రత్యక్షాను మానాగమాః ప్రమాణాని।**

తాత్పర్యము : -అందు ప్రమాణము మూడువిధములు:ఎ)ఇంద్రియముల కెదురుగా నుండునది. బి).మనస్సుతో తెలిసుకొనునది. సి).పెద్దలుచెప్పినది. (వీనినేవరుసగా ప్రత్యక్షము,అనుమానము,ఆగమము అందురు.)

**8).విపర్యయో మిథ్యాజ్ఞానమతద్రూప ప్రతిష్ఠమ్।**

తాత్పర్యము : - విపర్యయమనగా ఆధారములను బట్టి అచ్చట ఉన్న విధముగా గాక లేనివిధముగా అర్ధముచేసికొనుట. (విపర్యయ మనగా తారుమారు.).

**9).శబ్దాజ్ఞానాను పాతీ వస్తు శూన్యః వికల్పః।**

తాత్పర్యము : - అచ్చటలేని వస్తువు శబ్దార్థములచేత స్థాపింపబడగా దానిని వికల్పమందురు.

**10).అభావప్రత్యయా లంబనా వృత్తిర్నిరాద్రా ।**

తాత్పర్యము : - ఏస్థితియు లేకపోవుట అను అభిప్రాయము ఆధారముగా ఏర్పడిన వృత్తిపేరు నిద్ర.

**11).అనుభూత విషయాసంప్రమోషః స్మృతిః ।**

తాత్పర్యము : - అంతకుముందు అనుభవించిన లక్ష్యమును ఆధారముగా గొని ఏర్పడిన వృత్తస్మృతి.

**12).అభ్యాస వైరాగ్యాభ్యాం తన్నిరోధః ।**

తాత్పర్యము : - అభ్యాసము,వైరాగ్యము,సాధించుట వలన చిత్తము యొక్క వృత్తులను నిరోధించుట వీలగును. (అభ్యాసము అనగా మరల,మరల,సంకల్పించుట, వైరాగ్యము అనగా అక్కర లేనివానిని పట్టించుకొనకుండుట. )

**13).తత్రస్థితౌ యత్నో - భ్యాస:।**

తాత్పర్యము : - చిత్తమునకు వృత్తులులేని స్థితి యందుండుటకు యత్నించుచుండుట అభ్యాసము.

**14).సతుదీర్ఘకాలనైరంతర్య సత్కారాసేవివతో దృఢభూమి:।**

తాత్పర్యము : - ఈ యత్నమును నిరంతరముగా చాలా కాలము చేయుచుండ వలెను ఈచేయుట సత్కార్యము లాచరించుట రూపమున జరగవలెను. అప్పుడు సాధకునకు సరియైన పట్టుచిక్కును.

**15).దృష్టాను శ్రవిక విషయ వితృష్ణస్య వశీకార సంజ్ఞా వైరాగ్యమ్ ।**

తాత్పర్యము : - ఇంద్రియముల నాకర్షించు వానిలో ఎరిగిన వానిని, విన్నవానిని పట్టించు కొనకుండుట. లొంగినచో వైరాగ్యము అనబడును.

**16).తత్పరం పురుషఖ్యాతే: ర్గుణవైతృష్ణ్యమ్।**

తాత్పర్యము : - అట్లు లొంగుటలో అంతర్యామి యందు స్మరణనిలబడి గుణముల యందు నిలబడని స్థితిగూడా గలిగినచో పరా వైరాగ్యము అందురు. (పరా వైరాగ్యమనగా ఉత్తమ వైరాగ్యము.).

**17). వితర్క విచారానందాస్మితా స్మరూపానుగమాత్సం ప్రజ్ఞాత:।**

తాత్పర్యము : - అంతర్యామి స్మరణ నిలబడగా సమాధిస్థితి కలుగును. అదిమొదట తనకు కలిగిన అనుభవమును గూర్చిన వితర్కముతో కూడిఉండును. లేదా దానిని గూర్చిఅభిప్రాయములతో కూడిఉండును,లేదా దానిననుభవించుచున్న ఆనందభావనతో కూడివుడును,లేదా‘‘నేనిది యగుచున్నాను‘‘అను ప్రజ్ఞతో కూడివుండును. ఇది సంప్రజ్ఞాత స్థితి.

**18).విరామ ప్రత్యయాభ్యాస పూర్వ :సంస్కారశేషో - న్య:।**

తాత్పర్యము : - ఇట్లుతెలియు చుండుటకూడా అగిపోగా దానితరువాత స్థితి కలుగును. ఆస్థితిలో ఇది సమాధిమున్నగు అభిప్రాయములు గాని,సంస్కారాములు గాని,ఉండవు.

**19).భవప్రత్యయో విదేహ ప్రకృతి లయానాం ।**

తాత్పర్యము : - పంచభూతములతో గూడిన దేహముగాని ఇంద్రియములు,మనస్సు,అనబడుతన స్వభావముగాని ఆధారముగా జీవించి చనిపోయినవారు మరల సంసారబద్ధులుగానే పుట్టుచున్నారు.

**20).శ్రద్ధావీర్య స్మృతి సమాధి ప్రజ్ఞాపూర్వక ఇతరేషాం ।**

తాత్పర్యము : - శ్రద్ధా,పట్టుదల,జ్ఞప్తి గలిగి యుండుట,అనుమార్గములచే కొందరికి యోగ సమాధి స్థితి లభించు చున్నది.

**21).తీవ్రసంవేగానా మాసన్నా:।**

తాత్పర్యము : - తీవ్రమైన సంవేగము (మరియొకధోరణి లేకుండుట) కలవారికి యోగస్థితి లభించుచున్నది.

**22).మృదుమధ్యాధిమాత్ర త్వాత్తతో - పివిశేష : ।**

తాత్పర్యము : - మరియొక ధోరణి లేకుడుటలో గూడా సుకుమారమైన పద్ధతి,కొంచెము తీవ్రమైన పద్ధతి, ముదురైన పద్ధతిగలవు. ఈపద్ధతి బట్టిగూడా సమాధి గలుగుటలో ప్రత్యేకత లేర్పడును.

**23). ఈశ్వర ప్రణిధానాద్వా ।**

తాత్పర్యము : - ఈశ్వరునికి శరణాగతి చేయుటవలన గూడా సమాధి గలుగును.

**24).క్లేశకర్మ విపాకాశ యై రపరామృష్ట :పురుష విశేష ఈశ్వర: ।**

తాత్పర్యము : - చిక్కులు,కర్మబంధలములు,దాని ఫలితములు,వానిని గూర్చిన సంకల్పములు అనువానిచే స్పృశింపబడని ప్రత్యేకతగల పురుషుడే ఈశ్వరుడు. (స్పృశింపబడువాడు జీవుడు. నీటియందు మంచుగడ్డ కట్టుచున్నట్లు ఈశ్వరుని యందుజీవుడు కట్టుకొనుచుండును.)

**25. త్రత నిరతిశయం సర్వజ్ఞత్వ బీజమ్।**

తాత్పర్యము : - వానియందు అన్నిటినెరిగి తెలివి విత్తనముగా నుండును. దానినే జీవుడును మించుట సాధ్యముగాదు. (జీవుడు,ఈశ్వరుడను,మొత్తములో భాగము గనుక మొత్తమును మించుట సాధ్యముగాదు.)

**26). సపూర్వేషా మపి గురు :కాలేనానవచ్ఛేదాత్ ।**

తాత్పర్యము : - కాలముచే విభజింపబడుటకు అసాధ్యుడు గనుక ఈశ్వరుడే మనకన్న పూర్వులకుగూడా గురువు. (మనహృదయ ములందు యొగసాధనలకై ఎట్లాభిలాష కలిగించెనో, అట్లేపూర్వుల హృదయములందునుశాస్త్రదర్శనాభిలాష కలిగించిన వాడీశ్వరుడే. దీనిని బట్టిలోకములో

పలువురు గురువు లున్నారనుకొనుట అజ్ఞానము. గురువొక్కడు ఇన్ని రూపములలో నున్నాడు.).

**27). తస్యవాచక: ప్రణవ: ।**

తాత్పర్యము : -అతనిని పిలుచునది,అతని పిలుపుగా వినబడునది ‘‘ఓంకారము‘‘ (మనము ముచ్చరింపవలెనను సంకల్పము వానివాక్కుగా )వినబడును.

**28).తజ్జపస్తదర్ద భావనమ్ ।**

తాత్పర్యము : -దానిని జపించుట అనగా దానిఅర్దమును భావనచేయుట. (ఓంకారము నుచ్చరించుచూ.వినుచూ,దానిఅర్దము ఏమో తెలిసికొన గోరవలేను. )

**29).తత: ప్రత్యక్చేతనాది గమో -ప్యంతరాయా భావశ్చ ।**

తాత్పర్యము : -ఈ జపమువలన నేనను అర్ధమైన వెలుగు సూటిగా అనుభవమగుట కలుగును. మరియు ప్రయత్నమున విఘ్నములు తొలిగి పోవును. (విఘ్నములనగా మనకున్న లోపములేకాని పరిసరములకు సంబంధించినవి కావు కనున తొలగి పోవును.)

**30).వ్యాదిస్త్యాన సంశయ ప్రమాదాలస్య విరతి భ్రాంతిదర్శనాలబ్ద భూమి కత్వా నవస్థిత్వాని చిత్త విక్షేపాస్తే -న్తరాయా: ।**

తాత్పర్యము:- జబ్బు చేయుట,నిర్లక్ష్యము,సందేహపడుట,పొరపాట్ల చేయుట, సోమరితనము, తీరికలేకుండుట, తన పిచ్చి భ్రమలను యోగానుభూతులుగా దర్శించుట,ప్రయత్నమునను పట్టు చిక్కకుండుట, ప్రయత్నమున స్థిరత్వము లేకుండుట,అనునవియే విఘ్నములు,నిజమున కివి చిత్తము త్రొక్కునట్టి చిందులేకాని వేరుకావు.

**31). దు:ఖదౌర్మనస్యాంగమే జయత్వశ్వాసప్రశ్వాసా విక్షేప నహభువహ:।**

తాత్పర్యము : -దు:ఖము,దిగులు,అవయముల చాంచల్యము, శ్వాసపీల్చుట,విడుచుట అనునవి పైచెప్పిన విఘ్నములతో ఇంచు మించు సమానముగా పనిచేయును.

**32) తత్రప్రతి షేధార్థ మేక తత్వాభ్యాన: ।**

తాత్పర్యము : - పైచెప్పిన విఘ్నములను అరికట్టుటకు అఖడమైన నిజస్వరూపమును అనుభవించుట అభ్యాసము చేయవలెను. (అదియో పైచెప్పబడిన ఈశ్వర ప్రణిధానా మనబడు ప్రణవోపాసనము.)

**33).మైత్రికరుణా ముదితోపేక్షాణాం సుఖదు:ఖ పుణ్యా పుణ్య విషయాణాం భవనాతశ్చిత్త ప్రసాదనమ్।**

తాత్పర్యము : -భావింపవలసిన పద్ధతినాధారముగా గొని బాహ్యవిషయముల ఎడల ప్రర్తించుచున్న చిత్తమును మచ్చిక చేసుకొన వలెను. సుఖవంతుల ఎడల మైత్రిని, దు:ఖితుల ఎడల కరుణను,పుణ్యాత్ముల ఎడల సంతోషమును. పాపములు చేయువారిని గమనింపకుండుట అభ్యాసము చేయవలెను. (ఇట్లుతగిన ప్రవర్తననేర్పుటచే చిత్తము మచ్చిక అగును.)

**34).ప్రచ్ఛర్దన విధారణాభ్యాం వా ప్రాణస్య:।**

తాత్పర్యము : -ప్రాణముయొక్కగతులను ఉచ్ఛ్వాసవిశ్వాసములచే సామ్యమునకు గొనివచ్చుట వలన గూడా చిత్తము మచ్చిక యగును.

**35).విషయవతీవా ప్రవృత్తిరుత్పన్నా మనసస్థితి నిబంధినీ. ।**

తాత్పర్యము : -ఇంద్రియార్థములయందు మనస్సెట్లు ప్రవర్తించుచున్నదో గమనించుచూ వెనుకకు మరల్చునట్టి సంకల్పమును ధ్యానించుటవలన గూడ చిత్తము మచ్చికయగును.

**36).విశోకా వా జ్యోతిష్మతీ: ।**

సంతోషమును తానను వెలుగుగా ధ్యానము చేసినను చిత్తము మచ్చిక యగును.

**37)వీతరాగ విషయం వా చిత్తమ్: ।**

తాత్పర్యము : -రాగద్వేషములు అంటనివారి చిత్తమును పొడ కట్టించుకొని ధ్యానించినను కలుగును. ।

**38) స్వప్న నిద్రా జ్ఞానాలంబనం వా ।**

తాత్పర్యము : - కల ఎట్లుకలుగుచున్నది? నిద్ర ఎట్లు కలుగుచున్నది ? అనిధ్యానించినను కలుగును.

**39)యధాభి మత ధ్యానాద్వా: ।**

తాత్పర్యము : -తనమనస్సు నాకర్షించు మంచివిషయము నొకదానిని ధ్యానించినను కలుగును. (ఇష్టదేవతా ధ్యానము,రామాయణ భాగవాతాదుల ఘట్టముల ధ్యానము మున్నగునవి. )

**40).పరమాణు పరమ మహత్వాన్తో - స్య వశీరకార: ।**

తాత్పర్యము : -అప్పటికి పరమాణువు మొదలు అన్నిటికన్న పెద్దదియగు వస్తువు వరకును దేనిని ధ్యానించుటకైన మనస్సు లొంగును.

**41).క్షీణవృత్తేరభి జాతస్యేవ మణేర్గ్రహీతృ గ్రహణ గ్రాహ్యేషుత్థు తదం జనతా సమాపత్తి: ।**

తాత్పర్యము : -చిత్తము యొక్క వృత్తులన్నియు మాయము కాగా రంగులేని జాతిరత్నము వలె శుద్ధ వస్తువు మిగులును. దానిని గమనించువాని యడలను,గమనించుట యెడలను, గమన్పిబడు వస్తువు నందును స్పర్శలేని సంబంధ మేర్పడును. ఈమూడు వస్తువులును ఆ నిర్మల తత్త్వమునందు యధాతథముగా ప్రతిబింబించి కూడా అంటుకొనవు.( ఏ రంగులేని శుద్ధస్ఫటిక రత్నము మల్లెపూల నడుమ పెట్టినను,మందారపూల నడుమ పెటినను ఆరంగులే ప్రతిబింబించి రత్నము వేరుగా కనిపింపదు. అయినను ఏపుష్పము రంగుదానికి అంటదు . అట్లే వృత్తితొలిగిన వానిచిత్తము కూడను. )

**42).తత్ర శబ్దార్ధ జ్ఞాన వికల్పై స్సంకీర్ణా సవితర్కా సమాపత్తి: ।**

తాత్పర్యము : -సాధనకుముందు శబ్దము,దానిఅర్ధము వానినిగూర్చిన జ్ఞానము అనువాని వివిధత్వము వలన వితర్కముతో గూడిన సంబంధము తొలుత యేర్పడుచున్నది. పదములను ఒక్కొక్కరు,ఒక్కొక్క విధముగా వాడుదురు. ఈభేదముచే ఆత్మశబ్దము యొక్క అనుభవమును గూర్చి మొట్టమొదట కలిగిన దర్శనముకొంత వితర్కముతో కలిసి యుండును.

**43).స్మృతి పరిశుద్ధౌ స్వరూప శూన్యేవార్ధ మాత్రనిర్భాసా నిర్వితర్కా ।**

తాత్పర్యము : -చిత్తవృత్తి తొలగిన వెనుక పూర్వ స్మరణములు సంస్కారములుగా పనిచేయవు. అప్పుడు పేరుతోను,రూపముతోను. సంబంధములేక అసలు వస్తువే భాసించును. అప్పడు వితర్కముకలుగదు. అదిచే సమాధి. (శిశువునకు కనిపించు చున్న వెలుగువలె పేరులేకుండా దానిఅర్ధము మాత్రముదర్శనమిచ్చును.)

**44).ఏతయైన సవిచారా నిర్విచారా చ సూక్ష్మవిషయా వ్యాఖ్యాతా ।**

తాత్పర్యము : -ఇంద్రియములకు గోచరించు వస్తువులేగాక మానసికములైన అంశములందును ఈమార్పేకలుగును. ప్రకృతిలోని శబ్ద, స్పర్శాదులు సూక్షరూపములయందును సాధకునకు ఈమార్పే కలుగునని ఇకవేరుగా చెప్పనక్కరలేదు.

**45).సూక్ష్మవిషయత్వం చా లింగ పర్యవసానమ్ ।**

తాత్పర్యము : - సూక్ష్మవిషయత్వ మనగా శబ్దము,అర్దము మున్నగు సంకేతములు తొలగి అసలు వస్తువు అనుభూతమగుట . (దీనిని బట్టి సృష్టికి మూల పదార్ధమగు ప్రధానము లేక మూల ప్రకృతి అనుభవమున అందును.).

**46).తా ఏవ సబీజస్సమాధి: ।**

తెాత్పర్యము : -పై చెప్పబడిన రెండువిధములైన స్థితులను బీజముతోగూడిన సమాధి స్థితులు,(బీజము అనగా సంసారబీజము లేక సాధించుచున్నవాడు వేరుగా తనకుతాను గుర్తుండుట.)

**47).నిర్విచారవైశారద్యే -ధ్యాత్మ ప్రసాద: ।**

తాత్పర్యము : -తన అస్థిత్వమును గూర్చిన వేరైన మెర మెర తొలగి పోగా నిర్మలత గలిగి తా ననబడు తత్త్వము దర్శనమున కందును.

**48).ఋతంభరా తత్ర ప్రజ్ఞా ।**

తాత్పర్యము : -ఆస్థితిలో ఉన్న ప్రజ్ఞా సత్య దర్శనముతో చేయబడియుండును.

**49). శ్రుతాను మాన ప్రజ్ఞాభ్యా మన్యవిషయ విశేషార్థత్వాత్ ।**

తాత్పర్యము : -విన్నది,ఊహించినది,ఆధారముగాగల తెలివికన్న ఇది వేరైనది. దీనియర్ధము దీని అనుభవమునకు గల ప్రత్యేకతయే.

**50).తజ్జస్సంస్కారో -న్యసంస్కార ప్రతిబంధీ ।**

తాత్పర్యము : -దాని వలన పుట్టిన సంస్కారము ఇతర సంస్కారములను నిలిపివేయును. (తనకన్న ఇతరము అను అభిప్రాయము నకు అనుభవమునకు తావు లేకుండా చేయును.)

**51).తస్యాపి నిరోధే సర్వనిరోధా న్నిర్బీజ సమాధి: ।**

తాత్పర్యము : -ఈ ఋతుంభర యను ప్రజ్ఞకూడా నిలిచిపోగా తాను తప్ప అన్నియు నిలిచిపోవును కనుక బీజములేను సమాధి సిద్ధించును. ప్రకృతికి అతీతుడైన పురుషుడుగా తా ననుభవమగును. )

<u>సమాధిపాదము సమాప్తము</u>

# సాధన పాదము

**1).తపస్స్వా ధ్యాయేశ్వర ప్రణిధానాని క్రియా యోగ :।**

తాత్పర్యము : -తపస్సు, స్వాధ్యాయము, ఈశ్వరునకు చేయు శరణాగతియు క్రియా యోగముగా నుండవలెను. (దినచర్యలో చేయునట్టిపనులలో ఇవి సాధింపబడవలెను. తపస్సు మూడువిధములు 1.దేవతలను, జ్ఞానులను,గురువులను,గౌరవించుట, దేహము,మనస్సు,శుచిగా నిలుపుట, సూటిగా ప్రవర్తించుట ,బ్రహ్మచర్యము, అహింస, అనునవి శారీరిక తపస్సు. 2.ఉద్వేగము కలుగజేయని సంభాషణమే చేయుట, సత్యమును ప్రియముగా,హితముగా,పలుకుట,వేదము మొన్నగు వానిని చదువుట,వాఙ్మయ తపస్సు. 3.మనస్సు కలత పడకుండుట,సౌమ్యప్రవర్తనము,అక్కరలేని విషయముల యందుమౌనము, మనస్సును నిగ్రహించుట కొనుట, భావములను పరిశుద్ధిగా నుంచుకొనుట, మానసికమైన తపస్సు.)

**2).సమాధి భావనార్ధ: క్లేశతనూకరణార్థశ్చ ।**

తాత్పర్యము: -నిత్యదినచర్యలో వీనిని జోడించుటవలన సమాధి అననేమో తెలియుట, చిక్కులుతొలగుట, అనుప్రయోజనములు కలుగును.

**3).అవిద్యా -స్మితా రాగ ద్వేషాభినివేశా: పఞ్చక్లేశా: ।**

తాత్పర్యము : అవిద్య,అస్మిత,రాగము,ద్వేషము, అభినివేశము, అనిక్లేశములు ఐదు విధములు.

**4).అవిద్యా క్షేత్రముత్తరేషాం ప్రసుప్తతను విచ్ఛిన్నో దారాణామ్ ।**

తాత్పర్యము : అవిద్యయే మిగిలిన నాల్గు చిక్కులకును కారణము. ఈక్లేశములు కొన్నాళ్ళు దాగిఉండుట,కొన్నాళ్ళు తగ్గిపోవునుట, చెదరిపోయిన వెనుక మరల కలుగుచుండుట, బలిష్టమగు చుండుట, అను స్థితులు మారుచుండును.

**5).అనిత్యాశుచి దు:ఖానాత్మను నిత్యశుచి సుఖాత్మ ఖ్యాతిరవిద్యా: ।**

తాత్పర్యము : తాత్కాలికమైనది శాశ్వత మనిపిచుట, అశుచియైనది శుచియనిపించుట, దు:ఖము సుఖమనిపించుట, తానుకానిది తాననిపించుట, అవిద్య.

**6).దృగ్దర్శనశక్త్యో రేకాత్మ తేవాస్మితా: ।**

తాత్పర్యము : చూచువాడు, చూచునట్టి శక్తి ఒక్కటి అనిపించుట,అస్మిత, (అస్మిత అనగా నేను వేరుగా నున్నా ననిపించుట)

**7.)సుఖాను శయీ రాగ: ।**

తాత్పర్యము : సుఖమును గూర్చియాశపడు భావమే రాగము.

**8).దుఖానుశయీ ద్వేష: ।**

తాత్పర్యము : దు:ఖమునుగూర్చిభయపడు భావమే ద్వేషము. (సుఖపడువారిని చూచి నాకది కావలెనను కొనుట, దు:ఖముపడు వారినిచూచి లేక తనకు కలిగిన దు:ఖమును చూచి ఇది నాకుఅక్కరలేదనుకొనుట ద్వేషము.).

**9).స్వరస వాహీ విదుషో -పి తథారూఢో 2 భినివేశ: ।**

తాత్పర్యము : తెలియని వానికి వలె తెలిసిన వానికిగూడా దేహముతోను, డబ్బుతోను, బంధువులతోను, ఎడబాటు కలుగకూడదను కోరికయే అభినివేశము.

**10).తే ప్రతిప్రసవహేయా సూక్ష్మా: ।**

తాత్పర్యము : ఈక్లేశములు మిక్కిలి సూక్ష్మములు. ఇవివదలవు. చిత్తము యొక్కవృత్తి నిలిపినపుడుమాత్రమే వీనిని వదలించుకొనగలము.

**11).ధ్యానహేయాస్త ద్వృత్తయ: ।**

తాత్పర్యము : క్లేశములతో గూడిన చిత్తవృత్తి తొలగవలెనన్నచో ఈశ్వరుని ధ్యానము నిలువ వలెను.

12).క్లేశమూల: కర్మాశయో దృష్టా దృష్ట జన్మవేదనీయ: ।

తాత్పర్యము : ఈక్లేశములకు కారణము పూర్వకర్మ సంస్కారము. అదితెలిసికాని, తెలియకకాని, జన్మలరూపముననే అనుభవింప దగినది.

**13).సతిమూలే తద్విపాకో జాత్యాయుర్భోగా: ।**

తాత్పర్యము : పూర్వజన్మ సంస్కారములు ఉన్నంతకాలము వానికి ఫలితములైన జననము ఆయుర్ధాయము కర్మానుభవము తప్పవు. వృక్షమును ఖండించినను నేలలో వేళ్ళున్నప్పుడు మరల చిగుర్చుట మొదలుగునవి యుండును.

**14).తేహ్లాద పరితాప ఫలా: పుణ్యా పుణ్యహేతుత్వాత్: ।**

తాత్పర్యము : పుణ్యములు,పాపములు, చేయుట వలన కలిగిన సంస్కారములు వరుసగా సంతోషము, సంతాపము, కలుగ జేయుచుండును.

**15).పరిణామ తాపసంస్కార దు:ఖైర్గుణ వృత్తి విరోధాచ్చ దు:ఖమేన సర్వం వివేకిన: ।**

తాత్పర్యము : పైచెప్పిన రెండువిధములైన ఫలితములలోను మార్పులు కలుగుట, మనస్సునకు బాధలుకలుగుట,మిగిలిపోయిన స్మృతులు కలత పెట్టుచుండుట తప్పనిసనిగా నుండును. గుణములకును వృత్తులకును విరోధము కలిగినపుడెల్ల బాధగా వుండును. విమర్శించి చూచుకొను వానికి ఈసమస్తము దు:ఖ మే . (అంతేకాని పుణ్యకర్మలకుసుఖముకలుగునను వ్యామోహముండదు.)

**16).హేయం దు:ఖమనాగతమ్ : ।**

తాత్పర్యము : రాబోవుకాలమునకు సంబంధించిన దు:ఖమును మత్రమే తప్పించుకొనుటకు వీలగును. (చేసినకర్మలకు రాబోవుఫలము తప్పదు. ఇంతవరకు ప్రారంభింపని కర్మల విషయమున జాగరూకత పడవచ్చును.)

**17).ద్రష్ట దృశ్యయో స్సంయోగో హేయ హేతు : ।.**

తాత్పర్యము : చూచుచున్నవాడు,చూడబడునది అనునవి కలగాపులగ మగుటయే దు:ఖమునకు కారణము. (“వాడు“ నాశత్రువు అనుకొనుటలో అనుకొనువాడు దేహములోపల, చూడబడు వాడు వెలుపల ఉన్నారు. ఈరెండు చిత్తమున కలిసిపోవుటయే దు:ఖకారణము.)

**18).ప్రకాశ క్రియాస్థితిశీలం భూతేంద్రియాత్మకం భోగాపవర్గారం దృశ్యమ్ : ।**

త్రాత్పర్యము : తిగుణములు, పంచభూతములు,పంచేంద్రియములు, అనువానిసమ్మేళనము వలననే జగత్తును గూర్చిన అనుభవము దానినుండు విడుదలయు కలుగుచున్నవి. (ఈయనుభవమును బంధమనియు, విడుదలను మోక్షమనియు చెప్పుదురు.)

**19).విశేషా విశేషా లింగమాత్రాలింగాని గుణపర్వాణి ।**

తాత్పర్యము : త్రిగుణములకు నాలుగువేరువేరు స్థితులున్నవి. 1.ప్రత్యేకత, 2.ప్రత్యేకత లేకుండాఉండుట,3. గుర్తింపునకు కావల్సిన నామరూపాదులు. 4. అవిలేకుండుట. (నేను మానవుడను అనుకొనుట జీవులయందు ప్రత్యేకత. నేనుజీవుడను అనుకొనుట. ఇతడు నాబావమరిది అనిగ్రహించుట ఆధారము లింగమనబడును. “ఇతనియందుకూడా బావమరది యను గుర్తింపునకు కావలసిప సత్యము వేరుగా లేదు“ అనితెలియజేయుట అలింగము.)

**20).ద్రష్టా దృశిమాత్ర శ్శుదో - పి ప్రత్యయానువశ్య: ।**

తాత్పర్యము : దేహము లోపలనుండి చూచువాడు కేవలము పరిశుద్ధుడే. అయినను తనమనస్సు పొరలలో నుండి తన అభి ప్రాయములను చూచుచున్నప్పుడు తానొక్కడే యుండడుకదా.

**21).తదర్థ ఏవ దృశ్యస్యా - త్మా ।**

ఈమొత్తమంతటికిని ప్రయోజనమేమనగా తనకు దృశ్యముగా ఏర్పడుటయే.

**22).కృతార్థం ప్రతి నష్టమవ్యనష్టం తదన్యసాధారణత్వాత్ ।**

తాత్పర్యము : యోగసాధన పూర్తియైన వానికి ఈమొత్తము మాయమగును. (ఆత్మయే అన్నిటియందును) అయినను చుట్టు ప్రక్కల ఈస్థితి పొందనివారున్నారు కనుక వారిదృష్టిలో యోగికి గూడదేహము మున్నగునవన్నియు నుండును.

**23.) స్వస్వామిశక్త్యో స్స్వరూపోపలబ్ధి హేతుస్సంయెగ : ।**

తాత్పర్యము : ఆత్మకు మనస్సుతోను, మనస్సునకు కనిపించు దృశ్యము తోను,గల సహచరత్వము వలననే స్వభావ భేదము చూచుట యేర్పడును. చూచువాని స్వభావము, చూడబడువాని స్వభావము ఇట్లే ఏర్పడుచున్నవి.

**24).తన్య హేతు రవిద్యా ।**

తాత్పర్యము : ఎట్లుచూడవలెనో ఇంకను తెలియకుండుటయే దీనికికారణము.

**25).తదభావాత్సంయోగా భావోహానం తద్దృశే : కైవల్యమ్ ।**

తాత్పర్యము : ఈతెలియకుండుట తొలగిపోగా ఆత్మకు మనస్సుతోను,దృశ్యముతోను,గలసంబంధము మాయమగును. అప్పుడు చూచువాడు ఒక్కడే యుండును. (అన్నిటిలో అతడొక్కడే యుండును. అతడే ఆత్మ.)

**26).వివేకఖ్యాతి రవిప్లవా హానోపాయ : ।**

తాత్పర్యము : దీని ఉపాయము తెలిసినంతనే వివేకము కలిగి బంధము తొలగును.

**27).తన్య సప్తధా ప్రాన్త భూమి : ప్రజ్ఞా : ।**

తాత్పర్యము : ఆస్థితిలోని వెలుగు ఏడు పొరలుగానుండి వరుసక్రమమున అనుభవమగును.

**28). యోగాఙ్గానుష్ఠా నాదశుద్ధిక్షయే ఙ్ఞానదీప్తిరావివేకఖ్యాతే :।**

తాత్పర్యము : యోగభ్యాసమందలి అంగములను ఆచరణలో పెటుటట వలన ఆపరిశుద్ధి తొలగిపోవును. తనకుతాను భోద పడు వరకును వెలుగు ఏర్పడును

**29).యమ నియమానన ప్రాణాయామ ప్రత్యాహార ధారణ ధ్యాన సమాధయో - ష్టావఙ్గాని : ।**

తాత్పర్యము : యమము,నియమము,ఆసనము, ప్రాణాయామము, ప్రత్యాహారము, ధారణ,ధ్యానము,సమాధి, అనబడు ఎనిమిది యోగమునకు అంగములు.

**30).అహింసా సత్యాస్తేయ బ్రహ్మచర్యా పరిగ్రహాయమా : ।**

తాత్పర్యము : హింసా బుద్ధిలేకుండుట,సత్యప్రవర్తనము, దొంగబుద్ధిలేకుండుట, స్త్రీ పురుష కామముపై దృష్టిలేకుండా వుండుట, ఇంకొకరి సొమ్మున కాశింపని బుద్ధి నభ్యసించుట. యమ మనబడును.

**31).జాతి దేశకాల సమయానవచ్ఛిన్నా స్సార్వభౌమా మహావ్రతమ్ : ।**

తాత్పర్యము : ఈదీక్ష .జాతినిబట్టిగాని, కాలమునుబట్టిగాని, నియమములను బట్టిగాని, మారునదికాదు. అన్ని పరిస్థితుల యందును అభ్యాసము చేయుచునే యుండవలసినది.

**32).శౌచ సన్తోష తపస్స్వాధ్యాయేశ్వర ప్రణిధానాని నియమా: ।**

తాత్పర్యము : ఎప్పడును శుచిగా సంతోషముగా నుండుట, తపస్సు, స్వాధ్యాయము,చేయుచుండుట, ఈశ్వరునకు శరణా గతుడై ఉండుట,నియమ మనబడును.

**33).వితర్కబాదనే ప్రతిపక్ష భావనమ్ : ।**

తాత్పర్యము : ఈఅభ్యాసమును గూర్చి మనస్సున వ్యతిరేక భావములు తర్కము కలిగనపుడు వానికి భంగకరములైన భావములను జ్ఞప్తి చేసికొనవలెను.

**34).వితర్కా హింసాదయ : కృతకారి తానుమోదితా లోభ క్రోధ మోహా పూర్వకా మృదు మద్యాది మాత్రా దు:ఖా ఙ్ఞానానన్త ఫలాఇతి ప్రతిపక్ష భావనమ్ : ।**

తాత్పర్యము : హింసించుబుద్ధి,అపహరింప వలెనను బుద్ధి, క్రోధము,మోహము,అనునవిః యోగసాధనకు వ్యతిరేక భావములు. తానుచేసినను,ఇతరులచే చేయించినను,జరుగుచున్న దానిని అంగీకరించిననుకూడా యోగసాధనకువ్యతిరేకమే. స్వల్పముగాని,కొంచె మెక్కువగాగాని,పూర్తిగాగాని,

ఎట్లుచేసినను చెడిపోవుట సమానమే. ఇట్టిఆచరణముల ఫలితములు మిక్కిలి అజ్ఞానమును, బాధని కలిగించును కనుక తప్పక వానిని భంగము చేయునట్టి భావములను స్మరించునే యుండవలెను.

**35).అహింసా ప్రతిష్టాయాం తత్సన్నిధౌ వైర త్యాగ: ।**

తాత్పర్యము : అహింస చక్కగా సాధింపబడిన వానిసన్నిధిలో అందరును వైరమువదలి ప్రవర్తింతురు.।

**36) సత్య ప్రతిష్టాయాం క్రియాఫలా శ్రయత్వమ్ : ।**

తాత్పర్యము : సత్యప్రవర్తనము సాధింపబడిన వాని పనులకు ఫలితము వెంటనే కలుగును.

**37).ఆస్తేయ ప్రతిష్టాయాం సర్వరత్నో పస్థానమ్ : ।**

తాత్పర్యము : దొంగబుద్ధితొలగి పోయిన వానిదగ్గరకు విలువగల వస్తువు లన్నియు చేరును.

**38). బ్రహ్మచర్య ప్రతిష్టాయాం వీర్యలాభ :।**

తాత్పర్యము : బ్రహ్మచర్యము సా ధింపబడిన వానికి శక్తిసామర్ధ్యములు లభించును.

**39).అపరిగ్రహ స్థైర్యే జన్మకథన్తా సంబోధ : ।**

తాత్పర్యము : ఒకని సొమ్మున కాశింపకుండుట స్థిరముగా అభ్యసింపబడి నప్పుడు మన మెచ్చటినుండి పుట్టుచున్నాము, జన్మల,పునర్జన్మల రహస్యములేమి అను సంశయములు విశదమగును .

**40).శౌచాత్స్వాఙ్గ జుగుప్సా పరైరసంసర్గ : ।**

తాత్పర్యము : శుచిత్వము అభ్యాసముచేసిన వానికి ధేహముపై వ్యామోహము తొలగును. ఇతరుల దేహములతో సంబంధములు కలుగవు.

**41).సత్త్వ శుద్ధి సౌమనస్త్యైకాగ్రేన్ద్రియ జయాత్మ దర్శనయోగ్యాత్వానిచ ।**

తాత్పర్యము : శౌచమభ్యసించుట వలన ఇంకను పరిశుద్ధమైన సత్త్వ గుణము అనుభవమునకు వచ్చును. ఏకాగ్రత, ఇంద్రియములపై జయము,ఆత్మను దర్శనముచేయు యోగ్యత కలుగును.

**42).సన్తోషాదనుత్తమ సుఖలాభ : ।**

తాత్పర్యము : సంతోషమునందు స్థిరత్వము చిక్కుటవలన ఉత్తమమైన సుఖము లభిచును.

**43).కాయేన్ద్రియ సిద్ధిరశుద్ధిక్షయాత్తపస : ।**

తాత్పర్యము : తపస్సు స్థిరమగుటవలన,అపరిశుద్ధి తొలగుటవలనను దేహము, ఇంద్రియములు పొందినశక్తి సామర్ధ్యములు పరిపూర్ణములగును.

**44).స్వాధ్యాయాదిష్ట దేవతా సంప్రయోగ : ।**

తాత్పర్యము : వేదాది గ్రంధముల అధ్యయనము స్థిరత్వముచెందుట వలన తన యిష్టదేవతతో సంబంధమేర్పడును.

**45).సమాధి సిద్ధిరీశ్వర ప్రణిధానాత్ : ।**

తాత్పర్యము : - ఈశ్వరునకు తన్నుతాను సమర్పించుకొనుట వలన సమాధి సిద్ధించును.

**46).స్థిర సుఖమాసనమ్ ।**

తాత్పర్యము : - స్థిరత్వము, సుఖము కుదురుట అసనమనబడును.

**47.ప్రయత్న శైథిల్యానన్త సమాపత్తిభ్యామ్ ।**

తాత్పర్యము :- మనస్సునందు గల ప్రయత్నమును సడలించి తొలగించుటయు,అంతములేని శాశ్వతతత్త్వమునందు మనస్సును నిలుపుటయు జేసినచో ఆసనము సిద్ధించును.

**48).తతో ద్వన్ద్వానభిఘాత : ।**

తాత్పర్యము :- పైచెప్పిన సాధనవలన ద్వంద్వములు బాధపెట్టవు. (వాతావరణము చల్లగాగాని,వేడిగాగాని,పరిస్థితులు సౌకర్యముగాగాని,అసౌకర్యముగాగాని,యుండుట అతని యందు వర్తింపవు).

**49). తస్మిన్ సతి శ్వాస ప్రశ్వాస యోర్గతి విచ్ఛేద : ప్రాణాయామ: ।**

తాత్పర్యము :- పైచెప్పిన ఆసనము స్థిరపడుట వలన ఉచ్ఛ్వాసనిశ్వాసల గమనము నిలుచును. అదియే ప్రాణాయామము.

**50).బాహ్య భ్యంన్తర స్తమ్భవృత్తిర్దేశ కాల సఙ్ఖ్యాభి : పరిదృష్టో దీర్ఘసూక్ష్మ : ।**

తాత్పర్యము : -ఇదిసరిగా సిద్ధించినపుడు లోపలి ప్రయత్నము, వెలుపలి ప్రయత్నము, నిలిచిపోవును. ఇది దేశము కాలము గమనిక అనువాని సరియైన స్థితి గలుగుట వలన సిద్ధించును. ఈస్థితి ఒకప్పుడు స్వల్పకాలముగాను ఒకప్పుడు దీర్ఘముగాను. సిద్ధించును. ఒకపుడు శ్వాస కేవల సూక్ష్మ రూపముగా

వర్తించును.

**51).బాహ్యాభ్యన్తర విషయానపేక్షి చతుర్థ :।**

తాత్పర్యము :- ఈలోపలి,వెలుపలి,ప్రయత్నములను దాటినదిఅగు మరియెక స్థితి దీనివలన సిద్ధించును.

**52).తత : క్షీయతే ప్రకాశావరణమ్ :**

తాత్పర్యము : దానివలన తానను వెలుగునకు చుట్టును గల పరిమితత్వము తొలగిపోవును.

**53).ధారణాను చ యోగ్యతామనన :।**

తాత్పర్యము :- ధారణచేయుటకు మనస్సునకు యోగ్యత కూడా కలుగును.

**54).స్వవిషయా సమ్ప్రయోగే చిత్తస్య స్వరూపా**
**నుకార ఇవేన్ద్రియాణాం ప్రత్యాహార :।**

తాత్పర్యము : - ఇంద్రియములు తమతమ బాహ్యావిషయముల యందు ప్రయోగింపబడక పోవుటవలన చిత్తము నిజస్వరూపమును అనుకరించుటవంటి స్థితికలుగును. అదియే ప్రత్యాహారము.

**55).తత :పరమావశ్య తేన్ద్రియాణామ్ ।**

తాత్పర్యము : ఈస్థితి కలుగుటవలన ఇంద్రియములు పూర్తిగా వశమగును.

<u>సాధన పాదము సమాప్తము</u>

# విభూతిపాదము

**1.) దేశబన్ధ శ్చిత్తస్య ధారణా ।**

మనస్సును సాధకుడు నిర్దేశించిన విధముగా నిలుపుట ధారణ.

**2).తత్ర ప్రత్య యైకతానతా ధ్యానమ్ ।**

అట్లునిర్దేశింపబడిన అంశమునందు ఏకత్వము నిలబడుట ధ్యానము. (అదితప్పమరియొకటి భాసింపకుండుట. ఇట్లు దేనియందు చిత్తమును నిలిపినను ఏకత్వము సిద్ధించుసరికి అది అంతర్యామిగా తెలియును.)

**3).తదేవార్థ మాత్రనిర్భానం స్వరూపశూన్యమివ సమాధి : ।**

ఆవస్తువే అర్ధముగా మాత్రము వెలుగుచు తనరూపములేని స్థితి గోచరించినచో సమాధియనబడును. (ధానింపబడుతున్న వస్తువుయొక్కపేరు, ప్రర్తనము,ఆకారము ఆవస్తువుకన్న వేరైనవి. అవిమాయమై వస్తువుయొక్క స్మరణము మిగిలుట సమాధి, అప్పుడు మిగులునట్టిది పరబ్రహ్మము అనువెలుగు. )

**4).త్రయమేకత్ర సంయమ : ।**

పైచెప్పిన ధారణ,ధ్యానము, సమాధి, ఏక కాలమున నిలుచుట సంయమము.

**5).తజ్జయా త్ర్పజ్ఞాలోక : ।**

సంయమమును సాధించుట వలన స్వచ్ఛమైన జ్ఞానము సాధకునిదృష్టిగా నేర్పడును.

**6).తస్య భూమిషు వినియోగ : ।**

ఈవెలుగును సాధకుడు తన దృక్పధముల యందు వినియోగించును.

**7.త్రయమన్తరఙ్గం పూర్వేభ్య :**

యోగాంగము లెనిమిదింటిలో ధారణ,ధ్యాన,సమాధులు అనుమూడును మిగిలిన ఐదింటికన్నా సాధకునిలోపలి అంగములు.

**8).తదపి బహిరఙ్గం నిర్బీజస్య : ।**

నిర్బీజము అనబడు అనుభూతిలో ఉన్నవానికి ఈమూడును కూడ తనకన్న వెలుపలి అంగములే .

**9).వ్యుత్థాననిరోధ సంస్కార యోభిభవ ప్రాదుర్భావౌ  నిరోదక్షణ చిత్తాన్వయోనిరోధ పరిణామ : ।**
చిత్తవృత్తులు మొలుచుచుండుట ఒక విధమైన సంస్కారము. వానినిధోమునకు సంకల్పించుట ఇంకొక విధమైన సంస్కారము. అందుమొదటిది పనిచేయుచున్నపుడల్లా సాధకుడు రెండవదానిని పనిచేయించవలెను. అప్పుడుసంస్కారము లన్నియు నిరోధమున కనుకూలముగా పరిణామము చెందును.

**10).తస్య : ప్రశాంన్త వాభితా సంస్కారాత్  : ।**
వృత్తి నికోధమును అలవాటు చేయుచున్న చిత్తమునకు రానురాను ప్రశాంతమైన సంస్కారము ప్రవాహముగా కదలివచ్చును.

**11).సర్వార్థ తైకాగ్రయో  :  క్షయో దయౌ చిత్తస్య సమాధి పరిణామ  : ।**
క్రమముగా అన్నువిషయముల యందు చిత్తము చిందుచుండుట మానను. ఒకేమార్గముగా (జీవితవిధానము )ప్రవహించుట జరుగును. అదిచె సమాధి గనుక దానికి కావలసిన మార్పు కలుగును.

**12).తత  :పునశ్శాన్తో దితౌతుల్య ప్రత్యయౌ చిత్తస్యై కాగ్రతా పరిణామ  : ।**
అప్పుడు చిత్తవృత్తులను శాంతిపచేయు సంకల్పము, అందలిసంకల్పరూపమైన చిత్తవృత్తి పుట్టుటయు, ఈరెండును ఒకేగమ్యము వైపుగా కదలుచున్నవి గనుక ఏకాగ్రత లభించును. (ఏకాగ్రత అనగలా జీవితముసాధన ఒకటిగా కదలి వచ్చుట. ).

**13).ఏతేన భూతేన్ద్రియేషు ధర్మాలక్షణావస్థా పరిణామా వ్యాఖ్యాతా  : ।**
దీనివలన దేహములోని సంచభూతముల యందును, ఇంద్రియములయందును, వానివాని ధర్మముల యందును, లక్షణములయందును, చిత్తముయొక్క స్థితిగతులయందును (ఒకలోకాతీతమైన) మార్పువచ్చునని చెప్పినట్లే .

**14).శాన్తోదితావ్య దేశ్య ధర్మానుపాతీ ధర్మీ  ।**
నిరోధింపబడినవి,మరల వరితంచుచున్నవి, నిర్దేశించుటకు లొంగక సూక్ష్మమైనవి,అగుధర్మములన్నిటి యందును వర్తించు వస్తువే ధర్మి యనబడును. (ధర్మియనగా దేహేన్ద్రియాది ధన్మములన్నిటి యందును వర్తించువాడు. వానికధిపతి అతీతుడు, )అదితానగును కనుక సాధకునకు సమస్త సూక్ష్మధర్మములును తెలియును.

**15).క్రమాన్యత్వం పరిణామాన్యత్వే హేతు  : ।**

సాధకులున్నస్థితి భేధములను బట్టియో వారిలోకలుగునున్న మార్పులును వేరువేరుగు నుఇడును. (యోగాభ్యాస మొక్కటే యునను వేరువేరుగా యోగములను స్థాపించుగురువులును అనుభవ భేదములను పొందుచున్న శిష్యులును కనిపించుచున్నారు. వారున్న స్థితులలో గల పరస్పర భేధముదీనికి కారణము.

**16).పరిణామత్రయ సంయమాదతీతానాగతజ్ఞానమ్ : ।**

మూడువిధములైన మార్పులను సంయమముతో చూచుటవలన జరిగినవి ,జరగనున్నవితెలయును. (ధర్మములలోను,లక్షణములలోను, స్థితిగతులలోను కలుగుమార్పులే మూడువిధములైన మార్పులు. )

**17).శబ్దార్థ ప్రత్యయానా మితరేతరాధ్యా సాత్సఙ్కర స్తత్ప్ర విభాగ సంచమాత్సర్వ భూతరుతజ్ఞానమ్ ।**

ఒకవస్తువు,దానికి వాడునట్టిశబ్దము, అశబ్దమునకు కల్పించబడిన అర్దముఅను మూడింటిని వాడుటలో సంకులత్తమున్నది. దానియందు సంయమము చేసినచో ఈసంబందము చక్కబడును. అపుడుఏజీవి చేయుచున్న కంఠధ్వని కైనను అర్దము తెలియును.

**18).సంస్కార సాక్షాత్కరణా త్పూర్వజాతి జ్ఞానమ్ ।**

తకున్న పూర్వవాసనలను సంయమముతో విడమరచి చూచుకొన్నచో తనపూర్వజన్మల జ్ఞానము,జీవుల జన్మలు ఎట్లు కలుగుచున్నవో అట్టిసృష్టిజ్ఞానము కలుగును.

**19).ప్రత్యయస్య పరచిత్త జ్ఞానమ్ ।**

ఇతరుల చిత్తమునందు సంయమము నిలిపినచో ఆచిత్తమును గూర్చితెలియును.
(ఇతరులచిత్తమునందే మున్నదో
తెలియుటయోగాకఇతరులచిత్తమునకుసంబంధించినపత్యేకతఆరోగ్యాదివిషయములు,సలహాలు
తెలియును.)

**20).నచ తత్సాలమ్బనం తస్యావిషయీ భూతత్వాత్ ।**

ఇతరుల చిత్తమునందలి భావములే ధ్యానింపబడును. గనుక ఆభావములకు స్థానములైన బాహ్యవస్తువులను గూర్చి మాత్రము తెలియదు. (ఆకలిగా నున్నవాని పరచిత్తజ్ఞానము కలిగినపుడు ఆకలిగా నున్నాడనియు, తినగోరుచున్నాడనియు, మాత్రమే తెలియును.
ఏమితినగోరుచున్నాడు?మున్నగునవి తెలియవు. )

**21).కాయరూప సంయము త్తద్గ్రాహ్యశక్తి స్తమ్భేచక్షు :ప్రకాశా సంప్రయోగే 2న్తర్ధానమ్ ।**

**22).ఏతేన శబ్దాద్యన్తర్ధాన ముక్తం ।**

దీనివలన శబ్దము,స్పర్శ,రుచి,వాసన,మొదలగు వానిఅంతర్ధానముగూడ చెప్పబడినట్లే !

**23).సోపక్రమం నిరుపక్రమంచ కర్మ తత్సంయమా దపర్తా న్త జ్ఞాన మరిష్టేభ్యోవా : ।**

వెంటనే ఫలమిచ్చునది,నిదానముగా ఫలమిచ్చునది,అగురెండువిధముల కర్మలమందును సంయమము చేయుట వలన అన్నిలోకముల జ్ఞానము, వానిలయముమొక్క స్వరూపజ్ఞానముగూడ తెలియును. (ఎవనిదేహమెంంత కాలమునిలు,చునోగూడ తెలియును.

)వ్యాదులు,ఆపదలు,మున్నగునవి గూడ తెలియును.

**24).మైత్ర్యాదిషు బలాని : ।**

మైత్రిమున్నగు సద్గుణముల సంయముము వలన అదికలవారి బలము సంక్రమించును. (మైత్రికలవారు,కరుణగలవారు, సంతోషముతో జీవించువారుఅగు తానెరిగినవ్యక్తులను సంయమముచే ధ్యానించుట వలన అయాసామర్ధ్యములు తనయందు నిండును.)

**25).బలేషు హస్తి బలాదీని : ।**

బలవంతులపైసంయముము నిలుపగా ఏనుగులబలము మున్నగునవి కలుగును. (ఏనుగుపైసంయమము చేసినచో ఒకవిధమైన బలము,సింహముపై సంయమము చేసినచో నొకవిధమైన బలము ప్రత్యేకముగా గలుగును. )

**26).ప్రవృత్త్యా లోకన్యాసాత్సూక్ష్మ వ్యవహిత విప్రకృష్టజ్ఞానమ్ : ।**

బాహ్యప్రపంచముపై మనకు కలుగుచున్న మెలుకువను సంయమముచే గమనించినచో అతిసూక్ష్మములు, దాగియున్నవి,దూరముగాన్నువి అగు వస్తువుల జ్ఞానముకలుగును.

**27).భువనజ్ఞానం సూర్యే సంయమాత్ :**

సూర్యునియందు సంయమము వలన తారల వ్యూహ మెట్లున్నదో తెలియును. (కనులకుగోచరించురూపముల రహప్యములు తెలియునని కూడ అర్ధము. )

**29)ధ్రువే తద్గతిజ్ఞానమ్ :**

ధ్రువుని యందు సంయమము వలన ధ్రువముల గమనము తెలియును.

**30).నాభిచక్రే కాయవ్యూహ జ్ఞానమ్ ।**

తనబొడ్డు కేంద్రముగా సంయమము చేయుటవలన దేహనిర్మాణ వ్యూహము తెలియును.

**31).కంఠకూపే క్షుత్పిపాసా నివృత్తి : ।**

కంఠమునందలి గుంటయందు సంయమముచేయుటవలన ఆకలిదప్పులు తొలగును.

**32).కూర్మ నాడ్యాం స్థైర్యం ।**

కూర్మనాడియందు సంయమము చేయుటవలన స్థిరత్వము కలుగును. (కంఠమునకు దిగువభాగమున కూర్మనాడి వున్నది.

**33).మూర్ధజ్యోతిషి -సిద్ధదర్శనం ।**

శిరస్సునందున వెలుగును దర్శించుచూ సంయమము చేయగాసిద్ధుల(పరమ గురువుల)దర్శనము కలుగును.

**34).ప్రాతిభాద్వా సర్వమ్ ।**

తనదర్శజ్ఞానముపై సంయమము చేసినచో సమస్తము తెలియును.

**35).హృదయే చిత్త సంవిత్ ।**

హృదయమున సంయమముచేసినచో చిత్తమును గూర్చిన శాస్త్రజ్ఞానము అంతా తెలియును.

**36).సత్త్వ పురుషయో రత్యన్తా సంకీర్ణయో : ప్రత్యయా విశేషో భోగ :పరార్థత్వా త్స్వార్థ సంయమా త్పురుషజ్ఞానమ్ ।**

లోపలనున్న పురుషుని నుండి బుద్ధిఏమాత్రము చెరనప్పుడు బాహ్యస్వరూపలన్నీయు పురుషునిభోగముకొసమే అన్ని కలిపింపబడినవి. (అవితనకొసయని మనస్సుతలుచుటచే బాధలుఅనుభవింపబడుచున్నవి) ఈసత్యముపై సంయమము చేయగా పురుషుడనగా నెవడో తెలియబడును.

37. **h|h|ß q¸|i i s|¥¹|¢g ¦¢ l |m¸ l |±¸÷«¸ö l |¢¸±¸¦Y¹±À|À|m|**

ఈజ్ఞానము చేతిసూక్ష్మముల్పువిత్రములుఅగు వినుట,స్మశించుట,చూచుట,రుచిచూచుట, వాసనచూచుట, అనునవి కలుగును. (ఇంద్రియములద్వారా పనిచేయుచున్న ఇంద్రియశక్తులు కాక వానికతీతలములుయైనా ద్వివ్యేంద్రుల శక్తులుధ్భవించును. )

**38).తే సమాధాన సర్గా వ్యుత్థానే సిద్ధయ : ।**

ఈసిద్ధులు సంకల్పములుగు మొలుచును. గనుక సమాధికి విఘ్నములుగు పనిచేయును.

**39.)బంధకారణ శైథిల్యా త్ప్రచార సంవేదనాచ్చ చిత్తస్య పరశరీరావేశ : ।**

బంధమునకుగల కారణములను సడలిచుటవలనను,తన్నుతాను దేహమునుండి వేరుగా గ్రహించుటవలను, చిత్తముఇంకొక శరీరమునందు ప్రవేశింప గలుగును. (బంధములనగా దేహము చిత్తమునకు గలముడులు. )

**40).ఉదానజయా పంకకంటకాది ష్వసంగ ఉత్క్రాన్తిశ్చ : ।**

ఉదానవాయువుపై జయముసాధించుటవలన నీరు,బురద,ముండ్లు,స్పృశించి బాధింపబడకుండ వానిపైనుండి నడచి పోవుట అబ్బును.

**41).సమాన జయాజ్జ్వలనమ్ ।**

సమానవాయువును జయించుట వలన ప్రకాశము,కలుగును (ఆత్మతేజస్సు దేహమునుండి వెలువడుచు ఇతరులకు వికిసవందుడుగా కనిపించును. )

**42).శ్రోత్రాకాశయో స్సంబంధసంయమాత్ దివ్యం శ్రోత్రమ్ ।**

వినునట్టిఇంద్రియశక్తిని ఆకాశముందలి శబ్దగుణమునకు గలసంబంధముపై సంయముచేయుటవలన దివ్యములైన విశేషములను వినుటకు కావలసిన మరియొక ఇంద్రియము నిర్మాణము మగును.

**43). కాయాకాశయో స్సంబంధసంయామాల్ల ఘుతూలసమా పత్తే శ్యాకాశ గమనమ్ ।**

దేహమునకు ఆకాశమునకు గలసంబంధమును తేలికైనదూదిపింజలకు,ఆకాశముతోగల సంబంధమువలె భావించి సంయమము చేసినచో ఆకాశమున ప్రయాణము చేయు సామర్ధ్యముగలుగును.

**44).బహిరకల్పితా వృత్తిర్మహావి దేహో తత : ప్రకాశావరణక్షయ : ।**

చిత్తమునకు బాహ్య ప్రపంచముతో సంబంధము కలిగి నప్పుడు సంకల్పము లేకుండునట్టి స్థితి మహావిదేహము అనబడును. దానియందు సంయమము చేయుటవలన దానను వెలుగునకుగల ఆవరణలు తొలగిపోవును.

**45).స్థూలస్వరూప సూ&క్ష్మ స్వయార్థవత్త్వ సంయామాద్భూత జయ : ।**

స్థూలము,స్వరూపము,అన్వయము, ప్రయోజనము,అను అయిదింటిపై సంయమము చేయుటవలన పంచభూతములపైస్వామిత్వము గలుగును. (స్థూలమనగా ఇంద్రియములకు గోచరించునది. స్వరూపమనగా ఆగోచరించినదానిని గుర్తింపజేయునది. ఇంద్రియములకు గోచరించుబొమ్మలను బట్టిఈమెనాభార్య మున్నగునవి గుర్తించుచున్నారుకదా !ఇకసూక్ష్మముఅనగా చూచువానిలో నున్నశబ్దాదిగుణములు. అన్వయమనగా కార్యకారణ సంబంధము.)

**46).తతో 2ణిమాది ప్రాదుర్భావ : కాయసంపత్తద్ధర్మా నభిఘాతశ్చ ।**

దానివలన అణిమమొదలగు సిద్ధులును, దేహము పరిపూర్ణమగుటయు, దేహధర్మములకు లొంగకుండుటయు సిద్ధించును.

**47).రూపలావణ్య బల వజ్రసంహన నత్వాని కాయసమ్పత్ ।**

దేభము పరిపూర్ణమగుట యనగా రూపము, లావణ్యము, బలము, కలిగి వజ్రమువలె రంగులు,తళుకు, రేఖల కూర్పుకలిగియుడుట.

**48).గ్రహణ స్వరూపాస్మిత 2 న్వయార్థవత్వ సంయమాదిన్ద్రియజయ : ।**

ఇంద్రియముల స్వభావము, ప్రత్యుకతలు, వానిలో పనిచేయుచున్న అహంకారము, వారివ్యాప్తి, ప్రయోజనము అను వానిపై సంయమము చేపినచో ఇంద్రియజయము సిద్ధించును.

**49).తతో మనోజవత్వం వికరణభావ : వికరణభావ : ప్రధానజయశ్చ ।**

దానివలన మనస్సునకు గలవేగము దేహమున కబ్బుట భౌతికావయములు అక్కడలేకయే ఇంద్రియములు

విషయములను గ్రహించుట కలుగును. త్రిగుణములకు అతీతముగు నున్న ప్రకృతిపైగూడ జయము కలుగును.

**50)స్వపురుషాన్య తాఖ్యాతిమాత్రస్య సర్వభావాధి ష్ఠాతృతత్వం సర్వజ్ఞాతృత్వంచ. ।**

బుద్ధిని తనకును గల భేదము నామమాత్రముగా మిగులును. అప్పుడు సమస్తవస్తు స్వభావములపై స్వామిత్వము ,సర్వజ్ఞత్వము కలుగును.

**51).తద్వైరాగ్యాదపి దోషబీజక్షయే కైవల్యమ్ ।**

దానియందు గూడ వైరాగ్యము కలుగువేళకు దోషముల బీజములు తొలగిపోవును. ఉన్నది కేలవముతానే యగును. (అదియే కైకల్యము. ).

**52)స్థాన్యుపనిమన్త్రణే సంగస్మయా కరణం పునరనిష్ట ప్రసంగాత్ ।**

ఆయాస్థానముల యందున్నవారు సత్కారాదులు చేసినను వానియందు అభిలాషగాని,వానికి గర్వపడుటగాని కలుగరాదు లేనిచోమరలకర్మబంధాదులు కలుగుచునే యుండును.

**53.).క్షణతత్క్రమ యోస్సంయమా ద్వివేకజం జ్ఞానమ్ ।**

క్షణములు,అవివర్తించుచున్న క్రమము అనువానిపై సంయమము చేసినచో వివేకము వలనకలిగిన దర్శరజ్ఞానము లభించును.

**54).జాతిలక్షణ దేశైరన్యతా2నవచ్ఛేదాత్తుల్యయో స్తత : ప్రతిపత్తి : ।**

ఈజ్ఞానము వలన జీవరాసులు లన్నిటినివేరువేరుగా గుర్తించుటకు, వానిప్రత్యేకతలు,గుణములు, ఉన్నప్రదుశము తెలిసికొనుటకు సాధ్యపడును.

**55).తారకం సర్వవిషయం సర్వథా విషయ మక్రమంచేతి వివేకజం జ్ఞానమ్ ।**

ఈవివేకమువలన గలిగిన జ్ఞానము తరింపజేయునది. అన్నిటిని గోచరింపజేయునది,అన్నిటివిశేషములను తెలియజేయునది,అంతేకాదు క్రమ మక్కరలేకయే ఒక్కమారుగమనికతో సర్వము తెలియును.

**56).సత్త్వ పురుషయో శ్శుద్ధి సామ్యేకైవల్యమ్ ।**

బుద్ధికిని ఆత్మకును (తనకును )ఒకేపరిశుద్ధి కలిగి నపుడు కేవలముతానే ఉండును దానినే కైవల్యము అందురు

విభూతిపాదము సమాప్తము

# కైవల్య పాదము

ట ।

**1).జన్మౌషధి మంత్రత వస్సమాధి జా స్సిద్ధయ : ।**

సిధులు పుట్టుకచేత కలుగును . కొందరికి ఓషదుల వలన,మంత్రములవలన, తపస్సువలన, సమాధివలన, కలుగును.

**2).జాత్యన్తర పరిణామ :ప్రకృత్యా పూరాత్ ।**

జాతిలో మార్పుకలుగుట ప్రకృతివలన కలుగును . క్రృతియే మార్పుచెంది ఇన్ని రూపములను నింపుచుండును. (ఆకాశమునుండి వాయువు మొదలగునవి పుట్టుట మార్పు. ఖనిజములు, వృక్షములు, జంతుత్వము,నరత్వము చెందుట కూడాఅట్టిదే. ప్రకృతియే మరొక తరగతిలో ఆరూపమును పూరించుటవలన ఈముర్పుజరుగును. అట్లేమార్పుడు జ్ఞానిఅగుట,యోగియగుట,జీవుడీశ్వరుడగుట, కూడా ఆలోపలి ప్రకృతి మార్పుజెందుట వలన జరుగును.)

**3)నిమిత్తమ ప్రయేజకం ప్రకృతీనాం వరణభేదస్తు తత :క్షేత్రికవత్ ।**

నిమిత్తములుప్రకృతులమార్పునకుకారణములుకావుకానికృషికర్మచేయురైతుపొలమునకుచేయుదొహమువలె ఈసాధనలు ఆటంకములను మాత్రము తొలిగించును. (యోగసాధన, సిద్ధులు మున్నగునవి యోగి సిద్ధికి కారణములు కావు.ప్రకీతియేకారణము.పుట్టినశిశువుచేతపాలుద్రాగించుటనేర్పినట్లుసకాలమునప్రకృతిజీవుని యోగిగా చేయును. ఐననే యోగసాధనముచేయుటతప్పదు.రైతుపొలముదున్నట,నాటుట,కలుపుతీయుట, మున్నగువానిలో నేదియును విత్తనము మొలుచుటకాదు. అయునను రైతునకు గలకర్తవ్యము వలెనే యోగసాధన కూడా అడ్డంకులను తొలగించును.

**4)నిర్మాణచిత్తాన్య స్మాతా మాత్రాత్ ।**

పరిమితమైన దేహమున ‘‘నేనున్నాను ‘‘అని తళుక్కు మనుచున్న అహంకారము నుండియే మనస్సు,ఇంద్రియములు, అభిప్రాయములుగు పనిచేయు అనేక చిత్త వృత్తులుపుట్టుచున్నవి. వీనిద్వారమున ప్రత్యేకవ్యక్తిత్వ మున్నట్లు అనుభవింపబడుచున్నది (యోగసాధకునకు ఇన్నిటి యందును స్వామిత్వము గలుగును. )

**5)ప్రవృత్తిభేదే ప్రయోజకం చిత్తమేక మనేకేషామ్ ।**

నిర్మింపబడుచున్న అనేకచిత్తములు కాక ప్రధానచిత్తము వేరుగానుండును. దానివలన ప్రవర్తనలో నొకరినుండి యెకరికి భేదము కనిపించుచుండును. (ఈప్రధాన చిత్తముద్వారమున భోగములు సమకూర్చ బడుచున్నవి. )

**6)తత్రధ్యానజ మనాశయమ్ ।**

ఈచిత్రము లన్నిటిలో యోగసాధన యందలి ధ్యానము వలనపుట్టిన చిత్తముయొకటే కర్మఫలములను పుట్టింపనిచిత్తము (చిత్తమొక్కటే వృత్తినిరోధము పుట్టించును).

**7) కర్మాశుక్లా కృష్ణం యోగినఽస్తి విద మితరేషామ్ ।**

యోగాకి కర్మ తెల్లనిదిగాదు, నల్లనిదిగాదు, మిగిలినవారికి తెల్లనిది,నల్లనిది కలగలుపైన మూడు విధములుగా నుండును (పుణ్యకర్మ,పాపకర్మా,మిశ్రకర్మ మూడు విధములు యోగికికర్తవ్యమేగాని కర్మఫలములేదు కనుక ఈభేదములులేవు ).

**8).తతస్తద్విపా కానుగుణానామేవాభివ్య క్తిర్వా ననానామ్ ।**

ఈమూడువిధములైన కర్మ ఫలములకును మైనవాసనలే యోగులుకాని వారియందు వ్యక్తమగు చుండును.

**9).జాతి దేశకాల వ్యవహితానా మప్యాన న్తర్యం స్మృతి సంస్కారయోరేక రూపత్వాత్ ।**

జన్మలచేత, దేశములచేత, కాలవిభాగములచేత విడగొట్ట బడియున్నను జీవిఅతడుగనే ఎట్లుండ గలుగుచున్నాడు? ఈపూర్వకర్మ సంస్కారములు, స్మరణమును శక్తి కలసి పనిచేయుట వలన నుండగలుగుచున్నాడు. (యాబైసంవత్సరముల తర్వాత తాను తానేయని ఎట్లుగుర్తుండును? ఇంకొక దేశమునకు వలనబోయున తర్వాత తనపూర్వ జీవిత మెట్లుగుర్తుండును? పూర్వసంస్కారములు,స్మృతికారణముగా గుర్తుండును. ఈసంస్కారములే జన్మలతరబడి అతడా జీవిగనే ప్రత్యేకత గలిగి మారకుండునట్లు పనిచేయుచుండును. )

**10).తాసామనాదిత్వం చాశిషో నిత్యత్వాత్ ।**

తానునిత్యుడుగనుక నిత్యముగా జీవించి యుండవలెనను సంకల్పము నిత్యముగా నుండును. ఇదిఅన్నిజన్మలలో నిత్యముగా నుండును కనుక అనేకజన్మవాసనలకు అదియో పునాదియైనది.

**11).హేతుఫలాశ్రయ లంబనై స్సంగృహీ తత్వా దేషామభావే తదభావ : ।**

హేతువులు, కర్మఫలములు, ఆశ్రయము,ఆలంబనము, అనునవి ఉన్నప్పడే ఈపూన్వవాసనలు నిలబడును. అవిలేకుండ చేయగలిగినప్పడు ఇవిమాయమగును. (హేతువులు కోరికలు,ఫలములు, పుట్టుక ఆయువు, భోగము, మొదలైనవి. ఆశ్రయము,చిత్తము, ఆలంబనముగా సంభాషణలు ప్రసంగముల రూపమున శబ్దార్థములుగా పనిచేయును. ఇన్నిటి బలముపై పూర్వవాసనలున్నవి. వీనిని యోగసాధనచే తుడిచివేయగా ఇక పూర్వవాసనలకు అస్తిత్వములేదు. )

**12).అతీతానాగతం స్వరూపతో 2స్త్యధ్వభేదాద్ధర్మాణామ్ ।**

భూతకాలము,భవిష్యత్కాలము,అనునవికర్తమాన కాలముకన్న స్వరూప భేధముతో నున్నవి . ఈస్వరూపభేదములు వాసనాభేదములుగా చ్ఛిమునాశ్రయుంచుకొని యున్నవి. కనుకభూతకాలమునందు గలిగిన వాసనలు భవిష్యత్తు నకువిత్తనములై వర్తమానకాలముగా పనిచేయుచున్నవి.

**13).తేవ్యక్త సూక్ష్మాగుణాత్మాన : ।**

ఈవాసనలు వ్యక్తములై కాని,సూక్ష్మములుగాగాని పనిచేయుచున్నప్పుడు గుణములతో గూడిన తనరూపముల వలెనేపనిచేయును. (గుణములనగా త్రిగుణములు . అవి పనిచేయుచున్నప్పుడు మనము చుయుచున్నామనియో అనిపించును. కోపము పనిచేయుచున్నదని తోలియక నేనుకోపించుచున్నాననుకొనునుగదా ! )

**14).పరిణామైకత్వాద్వ స్తేతత్త్వమ్ ।**

ఇన్నిటికిని పరిణామమొక్కటే కనుక ఇన్నిటి యందలి వస్తుతత్త్వము కూడనొకటే. (కుమ్మరివాని యుంట చేయబడిన వస్తువులన్నియు మట్టితోనే గనుక దాని నిజస్వరూపము అన్నిటియందును ఒక్కటిగానే యుండును.

**15).వస్తుసామ్యే చిత్తభేదాత్తయో ర్విభక్త :పన్థా : ।**

ఈవిధముగా ఉన్నవస్తుముఒకటియో అయునను చిత్తములు వివిధములుగా మారుచుండును .కనుక దారులు కూడ వేర్వేరుగా నేర్పడుచున్నవి. (ఒకేమట్టితో చేయబడినను చేయువాని సంకల్పము ననుసరించి కుండలు,కూసాలు, మున్నగునవి నేర్పబడుచున్నవి. )

**16).నచైక చిత్తతన్త్రం వస్తుతద ప్రమాణకం తదా కింస్యాత్ : ।**

ఒకేచిత్తము యొుక్కఅనేక సంకల్పములు,అనేకరూపములను పుట్టించుచున్నవి. (చేసిన కుండలు,నేసినవస్త్రములు, చిత్తమునకు దానియందు ప్రామాణ్యమున్నది. ''ఈకుండలో ఇన్నినీళ్లుపట్టును''అనిచిత్తమంగీకరించునుగాని ''ఇందుకుండ యేమున్దఇ,మట్టియేకదా ! అనితిరస్కరింపదు. ).

**17).తదుపరాగా పేక్షిత్వాచ్చిత్తస్య వస్తుజ్ఞాతా జ్ఞాతమ్ ।**

ఒకవస్తువుతో చిత్తము సంబంధమును పెట్టుకొనదలచినదా?లేదా?అనుఅంశమును బట్టిఆవస్తువు అతనికితెలియబడుట,తెలియబడకుండుట, ఏర్పడుచున్నవి.

**18).సదాజ్ఞాతాశ్చిత్త వృత్తయ స్తత్ప్రభో :పురుషస్యా పరిణామిత్వాత్ ।**

చిత్తమునకు కధిపతియగు పురుషునకు పరిణామదశలులేకు కనుక అతడు చిత్తముయొక్కవృత్తులను గమనించుచునే యుండును. ఫలితములను పుట్టించు కారణమునలనుకూడగమనించుచునే యుండును.

**19).నతత్స్వాభాసం దృశ్యత్వాత్ ।**

చిత్తముమనచే తెలియబడుచున్నది కనుక అదిస్వంతముగా వెలుగుకాదని తెలియచున్నది. (చిత్తలమున్నట్లు మనకుతెలియుచున్నది కనుక అదిమనవంటి స్వతంత్రమైన అస్తిత్వము కాదని తెలిచుచున్నది. )

**20). ఏకసమయే చో భయానవధారణమ్ ।**

ఇంకను ఒకేకాలమున రెండువస్తువులను గమనించుట కూడ చిత్తమునకులేదు. (ఆత్మఅట్లుగాక సర్వజ్ఞము ).

**21). చిత్తాన్తదృశ్యే బుద్ధిబుద్ధేరతి ప్రసంగ :స్మృతిసంకరశ్చ ।**

అట్లువాదని ఈచిత్తమును గమనించుచున్న మరియొక చిత్తముమనలె ఉన్నదని అనుకొనవచ్చునా? అనుకొనరాదు. అనుకొన్నచె అట్టిచిత్తము వెలిగింప బడుచున్నదని గమనించుటకు బదులు ఈచిత్తమును వెలిగించుచున్న మరియొకచిత్తములోపలయున్నదని భావింపరాదు. భావించినచో నొకదానినొకటివెలిగించుకొను చిల్లర చిత్తములెనైన నుండవచ్చునుకదా !అందుఅన్నిటికన్నా లోపలున్నచిత్తము వెలిగించుచున్న దనుకొన్నచె ఆవేలుగు దానికెక్కడనుండి వచ్చినరను ప్రశ్న మిగిలియే పోవును. )

**22)చితేరప్రతి సంక్రమాయా స్తదాకారా పత్తౌస్వబుద్ధి సంవేదనమ్ ।**

ఆత్మనుండి బయలుదేరిన చైతన్యము బాహ్యవిషయ ములను అంటక వెతుగుచుండును. అదిచిత్తముపై ప్రతిబింబించినపుడు ఆత్మజ్ఞానము స్ఫురించును.

**23).ద్రష్టృదృశోపరక్తం చిత్తం సర్వార్థమ్ ।**

అట్టిస్థితిలో చిత్తముఅనేకదృశ్యములను ప్రతిబింబింపచేసికొనినను తనకుపకరణముగా మాత్రమే పనిచేయును కనుక ఏకత్వము కలలిగించునదిగనే వ్యవహరించును. (ఇంద్రియాదులనుండి బాహ్యవస్తువులు స్మృతులు అభిప్రాయములు కలుగుచున్నను. ‘‘నేనుయోగస్థితికి వీనినిసమన్వయుంచు కొనుచున్నాను‘‘అనుకొను వెలుగు వేరుగా నుండును కనుక చిత్తము యెక్కనానాత్వము ఏకత్వములోనికే సమన్వయుంపబడును. )

**24).తదసంఖ్యేయవాసనా భిశ్చిత్రమపి పరార్థం సంహత్య కారిత్వాత్ ।.**

లెక్కలేనన్ని పూర్వవాసనలు సుఖదు:ఖాదులకు ఆశ్రయమైనను వానిని వేరుగా గమనించ గలిగినపుడు

తనయందుతా నుండుట సాధ్యమగును. (మనస్సునందాలోచనలు కలుగుచున్నవాడు యోగస్థితిని పొందలేడుకలుగుచున్నవని గమనించుస్థితిలో నున్నవాడు పొందగలడు.).

**25).విశేషదర్శిన ఆత్మభావభావనివృత్తి : ।**

అప్పుడుచిత్తము ఆత్మధ్యానమునందు నిలబడును . తననిజస్వరూపము వెలుగుగా గోచరించును. (ఆత్మ వెలుగుటచే ఆత్మనుగూర్చిన భావన తొలగును. ).

**26).తదావివేకనిమ్నం కైవల్యప్రాగ్భావం చిత్తమ్ ।**

అస్థితిలో చిత్తము వివేకమువైపునకు నిరంతరము మొగ్గుచుండుటచే కేవలము ఆత్మస్థితివైపునకు లాగుచుండును.

**27)తచ్ఛిద్రేషు ప్రత్యయార్తరాణి సంస్కారేభ్యం: ।**

ఈస్థితికిగూడ సంస్కారము లేర్పడి 'నేను' 'నాది'వఅనుభావములు అంతరాయము లగుచుండును.

**28)హాన మేషాం క్లేశవదుక్తమ్ ।**

అవిద్య మొదలగు క్లేశములు తొలగించుకొనువిధానము పూర్వముచెప్పడినది కదా ! వీనినికూడ అట్లే తొలగించు కొనవలెను.

**29). ప్రసంఖ్యానే 2వ్యకుసీదస్య వర్వధా వివేకఖ్యాతేర్ధర్మ మేఘస్సమాధి : ।**

ఆత్మయను వెలుగుననుభవింపవలెనను దృష్టిగూడ వదలిఅన్నిటిని విడిచిపెట్టి సంయమము చేయు యోగికి వివేకము వెలుగుగానేర్పడును ధర్మసస్వరూపమైన నూతన స్వభావ మొకటి సమాధిగా నేర్పడి మేఘలవలె ఆక్రమించి యుండును.

**30).తత :క్లేశకర్మ నివృత్తి : ।**

అప్పడు క్లేవములు,కర్మమములు,తొలిగిపోవును.

**31)తదానర్వావరణ మలాపేతస్య జ్ఞారస్యానన్త్యాజ్ఞేయ మల్పమ్ ।**

ఇకసాధకుని ఆవరణములు తొలగి నిర్మలుడగును జ్ఞానము అనంతముకాగా తెలియదగినది అల్పమగును. (జ్ఞానముఅనంతమగుట యనగా తెలిసికొనువాడు,తెలియబడునది,తెలియుట,అనుమూడును ఒకేవెలుగగును

**32).తత : కృతార్థానాం పరిణామక్రమనమా ప్తిర్గుణానామ్ ।**

త్రిగుణములు, చిత్తమునకు శిక్షణనిచ్చుటకే పనిచేయుచుండును. ఇప్పడువాని ప్రయోజనము తీరినది గనుక

వానిప్రభావము యోగిపై నికపనిచేయదు.

**33)క్షణప్రతియోగీ పరిణామాపరాంత నిర్గ్రాహ్య : ।**
క్షణక్షణము పనిచేయుచున్న మార్పులలోని క్రమము నిలిచిపోవును. చిట్టచివరిమార్పు స్థిరపడును. (అనగా కాలమాగిపోవును యోగికి కాలప్రభావములేదు. చిట్టచివరి మార్పు అనగా దేనినిగమనించినను అది అంతర్యామిగా మారిపోవును.)

**34)పురుషార్థశూన్యానాం గుణానాం ప్రతిప్రసవ :కైవల్యం స్వరూప ప్రతిష్ఠా వాచితిశ క్తేరితి ।**
పురుషార్థములు గమనికనుండి జారిపోగా ఇక మిగిలిన త్రిగుణములు తాముపుట్టిన చోటికి (అదిప్రకృతిలోనికి )లయమగును. ఇక కేవలముతన స్వరూపమమే స్థిరపడును. అదియే చైతన్యవక్తియని యుపదేశించబడినది (చైతన్యశక్తి అనగా చైతన్య,శక్తి అనురెండుసగములుగల ఒకే అదితత్త్వము).

---స్వస్తి----